మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలందించాలి

- రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- వ్యాధిగ్రస్తులను మందులకు బయటకు పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఆసుపత్రిలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రిలో నిత్యం రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛంద సంస్థ, ఆసుపత్రి అభివృద్ధి నిధులతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను శనివారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్న బయట మెడికల్ షాపులకు రాస్తున్నారని తన దృష్టికి ఈ విషయం వచ్చిందని వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి వసతులు లేకపోతే జిల్లా కేంద్రానికి రెఫర్ చేయాలి కానీ హైదరాబాద్ పంపి రోగుల యొక్క సమయం వృధా చేయకుండా వైద్యులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలి అని ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం మత్తు సుది ఇచ్చే వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆ పోస్ట్‌ను అలర్ట్ చేయాలని, స్టేషనరీ తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.
దయాలసిస్ బెడ్‌లు పెంచాలని కోరారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా వైద్యులు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలు ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యల పట్ల ప్రత్యేక నిధులు ఏర్పాట్లు చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి కావాల్సిన చర్యలు చేపడుతానన్నారు. ఆసుపత్రిలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌కు సహకరించిన స్వచ్ఛంద సంస్థకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**బ్రహ్మకుమారిస్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం...**

బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మ కుమారిస్ చాలా దేశాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి సేవలు ఎంతో గొప్పవని, రక్తదానం చేసి మరొక్కరికి ప్రాణ దాతాగా నిలువడం గొప్ప విషయమన్నారు. యువత రక్తదాన శిబిరాల్లో పాల్గొన్ని రక్తదాతలుగా నిలువాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన యువకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, కమిషనర్ మహ్మద్ షేక్, ఆసుపత్రి వైద్యులు, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సంజీవ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, లింగారెడ్డి, రేష్మ బేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బ్రహ్మకుమారిస్ సభ్యులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

- గణేష్ నిమజ్జన ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ వేడుకలపై శాంతి కమిటీ సమావేశం
- వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు సహకరించాలి : కలెక్టర్ విజయేంద్రబోయి
- మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి
- మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్పీ డి.జానకి

2

## ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలాభివృద్ధి

- ఊరురా పనుల జాతర
- వనపర్తి నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి వినతి
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, నేడు తెలంగాణ రాష్ట్రంలో పనుల జాతర కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి, వనపర్తి, శ్రీరంగాపురం మండలాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించి, అంగన్‌వాడి నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటి పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేయించామన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నారని ఈ క్రమంలోనే వనపర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 3500 ఇండ్లు అదనంగా కావాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో పెద్దమందడి మండలం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, నాయకులు సాయిచరణ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు యాదవ్, గోపాల్ నాయక్, ఆంజనేయులునాయక్, మాజీసర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్‌నాయక్, వాల్యానాయక్, చంద్రశేఖర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీహరి రాజు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేస్తాం**

వనపర్తి పట్టణంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట)ను ఎంతో ఆహ్లాద భరితంగా పూ ర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మి నీట్యాంక్ బండ్‌పై రూ.20 లక్షల వ్యయంతో నిర్మించ నున్న మెయిన్ గేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అధునాతనంగా నిర్మించే ఈ మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ

**జూరాల 44గేట్లు ఎత్తి దిగువకు నీటివిడుదల**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. కృష్ణమ్మ ఉగ్రరూపం చూపిస్తున్నది. కర్ణాటకలోకిఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలకు భారీవరద చేరుతున్నది. 30గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీవర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. దీంతో 44గేట్లు ఎత్తిదిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలలో 2.933టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. స్పిల్ వే ద్వారా 4,16,985క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి 4,18,315క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.


కస్తూర్బాలో విద్యార్థుల ఆందోళన 4

మాజీ మంత్రి అవినీతి బయటపెడతాం..
మీడియాతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్‌రెడ్డి 4

సురవరం మరణం తీరని లోటు
బిజినేపల్లి మండలం వెలుగొండలో సుధాకర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి 3


























## శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనం

**గోవింద నామ స్మరణతో మారు మ్రోగిన కాంచన గుహ**



శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న భక్తులు

**చిన్న చింతకుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు. శనివారం ఆఖరిఅమావాస్య కావడంతో జిల్లా నలుమూలలనుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు,ఆటోలు, కాలినడకన ఉదయాన్నే కురుమూర్తి కొండకు చేరుకున్నారు. కొండ దిగువన స్వామి వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి అక్కడి నుంచి నేరుగా కురుమూర్తి కొండ ప్రధాన మెట్లపై క్యూలైన్లలో బారులు తీరి స్వామివారి ప్రధానాలయంకు చేరుకుని భక్తులు గోవిందా గోవిందా కురుమూర్తి వాస గోవిందా అంటూ నామస్మరణతో కాంచనగుహ పులకరించింది. అనంతరం స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి పాదుకలను దర్శించుకుని పునీతులయ్యారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు దొంగలు బెడదతో ఆందోళన చెందుతున్నారు. దేవస్థాన అధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. మదనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన భక్తుడు మాసన్న యాదవ్ కొండపై గల దిగువ మెట్లకు 100 ఫీట్‌లలో రేకుల షెడ్డు నిర్మాణానికి ముందుకు రావడం పై దేవస్థానం అధికారులు దాతను శాలువతో సత్కరించారు.

## ఆంజనేయస్వామి సప్తాహం

**దేవరకద్ర, ఆగస్టు 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా నెలరోజుల పాటు రహా అఖండ దీపారాధన, విశేష పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో శ్రావణమాసం చివరి రోజున ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, తీర్థావళి విశేష మంగళ హారతి నిర్వహించి, ఈ పూజా కార్యక్రమంలో సంకల్పం కలశ పూజా గణపతి పూజ స్వస్తి వాచన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆంజనేయ స్వామికి బిందె సేవా కార్యక్రమంలో గ్రామంలోని ఊరు చివర ఉన్న ఒక బావి దగ్గరకు వెళ్లి అక్కడ గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి, ఆ నీటిని తెచ్చి ఆంజనేయ స్వామికి అభిషేకములు నిర్వహించారు. అభిషేకము అనంతరము ఆంజనేయస్వామికి ప్రీతికరమైన సింధూరం, తమలపాకులతో మరియు వివిధ రకాల పుష్పాలతో దేవుని అలంకరించారు. ఆతర్వాత ఆంజనేయ స్వామిని గ్రామ పురవీధులలో భజన మరియు భాజా భజంత్రీల మధ్య పల్లకి సేవ నిర్వహించారు. అనంతరము ఆంజనేయ స్వామికి మహా మంగళహారతి తీర్థ ప్రసాదములు మరియు అన్నదాన కార్యక్రమం,భజన కార్యక్రమానికి పుట్టపల్లి, కౌకుంట్ల, గ్రామ భక్త భజనపరులు పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మఠం సురేష్ స్వామి, తమ్మలి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినవి. ఈ పూజా కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి ఎస్ఐ

**ఇటిక్యాల ఆగస్టు23,ప్రభాతవార్త:**ఈనెల27వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని వివిధ గ్రామాల మత పెద్దలకు ఎస్సై కే రవి సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాల కులమత పెద్దలతో ఎస్సై కే. రవి శాంతి సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై వారితో మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో గణేష్ ఉత్సవాలు మరియు మీలావుద్దీన్‌నబి పండుగలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఎలాంటిగొడవలు సంఘటనలు జరగకుండా సోదర భావంతో కలిసి జరుపుకోవాలని మత పెద్దలను ఎస్ఐ. కే.రవి కోరారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ సుధాకర్. గ్రామాల పెద్దలు. పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

**కల్వకుర్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోలో శనివారం ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంబు ముత్యాలు, గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్‌లు హజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు దాతల సహకారంతో ప్రతి నెల సూమరు 600 మంది వరకు అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మానవతా దృక్పథంతో ఒక్క పూట అయిన కడుపు నిండా భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీచాని బాలకృష్ణ, సభ్యులు కిరణ్, అసోసియేషన్ సభ్యులు, రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్ సభ్యులు, అనుబంధ సంఘాల యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంపై బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**పెబ్బేరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై శనివారం రోజు నిరసన ధర్నా నిర్వహించి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలమైన ఇంతవరకు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు. కొల్లాపూర్ పెబ్బేరు ప్రధాన రహదారి వెంకటాపూర్ బ్రిడ్జి , షేర్ పల్లి బ్రిడ్జి, పూర్తిగా కాకుండా మధ్యలోనే పనులు ఆగిపోయాయని దీంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే స్పందించి ఈ రెండు బ్రిడ్జిలను నిర్మించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని అనేక గ్రామాలలో నెలకొన్న సమస్యలను, వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు ఉన్న పెన్షన్ రావడంలేదని, వృద్ధాప్య పింఛన్లు,నూతన పింఛన్లు, మహిళా సంఘాలకు రూ.2500 రైతు భరోసా రాని రైతులకు తక్షణమే వారికి నిధులు మంజూరు చేసి విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్,రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు వేమారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, భగవాన్ దాస్, వెంకటరామిరెడ్డి, రంగస్వామిగౌడ్,నారాయణ కంచఆంజనేయులు,రామకృష్ణ,వినోద్ సాగర్, మొగిలి రఘు, గోవిందు, సర్వేర్ గౌడ్, గోవింద నాయుడు, నరేష్, శేఖర్, మురళి ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ

**దేవరకద్ర, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ శనివారం దేవరకద్ర మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పిడి నరసింహులు, సాహిదాబేగం, ప్రేమలత, మంజులత, అధికారులు హాజరయ్యారు. దేవరకద్ర, కౌకుంట్ల, మండలాల పరిధిలో ఉన్న 31 గ్రామాలకు సంబంధించి ఉపాధి హామీ పనులకు సంబంధించి గత వారం పది రోజుల నుండి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, బిల్లుల వివరాలు, తదితర అంశాలను ఆరా తీశారు. మండలంలో మొత్తం రూపాయలు ఏడు కోట్ల రెండు లక్షల 61,000 వేలు ఖర్చుకు గాను సామాగ్రి, చెల్లింపులు, జరిగినట్లు అధికారులు తెలిపారు. అందులో ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు, సెక్రటరీలకు, 21,000 జరిమానా వేశారు. మండలంలోని 31 గ్రామాలకు గాను 83,942 రూపాయలను రికవరీ కి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి పెద్దపీట

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23 ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన పలువురికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. పేదవారి ఆరోగ్యాన్ని కాపాడేది ప్రజా ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక పోయినా, ప్రజలకు ఇచ్చే ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు గోవింద్ యాదవ్, సుధాకర్ రెడ్డి, ఖాజా, రాజుగౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్,అన్నాసాగర్‌లలో శ్రీకృష్ణభగవానుడి ఊరేగింపు



కృష్ణభగవానుడి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**భూత్పూర్,ఆగస్టు 23,ప్రభాతవార్త :** త్రేత సిద్ధాంత ప్రభోద సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక భూత్పూర్ ఆధ్వర్యంలో శనివారం భూత్పూర్,అన్నాసాగర్‌లలో శ్రీకృష్ణభగవానుడి ఉత్సవ మూర్తి విగ్రహ (ప్రతిమ)ఊరు ఎరిగింపులో భాగంగా ఊరేగింపు నిర్వహించారు. కృష్ణభగవానుని అశేష భక్తులు పాల్గొని కోలాటాలు,భజనపాటలతో భారీగా ఊరేగింపులో పాల్గొన్నారు.భూత్పూర్‌లో భగ వానుడి ఊరేగింపు అమిస్తాపూర్ దేవాలయం నుంచి భూత్పూర్ జాతీయ రహదారి-44కూడలి వరకు సాగింది.అనంతరం ఊరేగింపు అన్నాసాగర్‌కు చేరుకుని నిర్వహకులు గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.భూత్పూర్ ఊరేగింపులో నిర్వహకుడు నాగ్యనాయక్,విజయ భార్‌రెడ్డి, రాఘవేందర్ చారి,రవి.బుచ్చిలింగం,కృష్ణయ్య, తిరుపతయ్య,శంకర్,భాస్కర్,రమేష్,శైలజ,కమలమ్మ ఇతర భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భూత్పూర్‌లో అరకొర యూరియా

**- దుకాణాల వద్ద ఎగబడుతున్న రైతులు**

**-1100 మెట్రిక్ టన్నులు అవసరం కాగా,**

**అందుబాటులో 690మెట్రిక్ టన్నులు**



భూత్పూర్ సింగిల్ విండోలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

**భూత్పూర్,ఆగస్టు 23,ప్రభాతవార్త:**భూత్పూర్‌లో కృత్రిమ యూరియా కొరత ఏర్పడింది.ఖరీఫ్ సీజన్‌కు దాదాపు 1100 మెట్రిక్ టన్నులు అంటే 27వేల బస్తాల యూరియా అవసరం కాగా,ఇప్పటివరకు కేవలం 700 మెట్రిక్ టన్నులు అంటే 15వేల బస్తాల యూరియా మాత్రమే సరఫరా అయినట్లు తెలుస్తోంది.గడిచిన మూణ్నాల్లు రోజులుగా యూరియా లేనందున గురువారం 300 బస్తాలు అంటే 13మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ రాగా,రైతులు ఉన్న కొద్దిపాటి స్టాక్ కోసం దుకాణాల వద్ద గుంపులు,గుంపులుగా చేరి షాపులకు ఎగబడడం కన్పించింది. భూత్పూర్‌లో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 713మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగినట్లు మండల వ్యవసాధికారి మురళీధర్ తెలిపారు.మండలానికి ఇంకా 500మెట్రిక్ టన్నుల అంటే 11వేల బస్తాల యూరియా అవసరమై ఉందని పేర్కొన్నారు.గడిచిన వారంరోజులు గా యూరియా కోసం మండల రైతులు దుకాణాల వద్ద బారులు తీరి పడిగాడ్పులు కాచి నించోవడం కన్పిస్తోంది.ఖరీఫ్ సీజన్ ఆరంభంలో రైతులు వరి,జొన్న,కంది, ఆముదం పంటలకు యూరియా వేసుకుంటుండడం వల్ల భూత్పూర్‌లో యూరియాకు గిరాకీ పెరిగిందనే చెప్పాలి.ఎకరాకు ఒక బస్తా చొప్పున యూరియా ఇవ్వాల్సి ఉండగా,ఒక్కో రైతు ఐదు నుంచి పది బస్తాల వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే రైతుకు ఎన్ని ఎకరాలున్నప్పటికి ఒక్కొరికి రెండుకు మించి ఇవ్వడం లేదని కూడా తెలుస్తోంది.యూరియా కొరత మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నట్లు తెలుస్తోంది.రెండ్రోజుల క్రితం తమకు యూరియా ఇవ్వడంలేదని అమరచింతలో రైతులు పీఏసీఎస్ కార్యాలయంపై రాళ్లవర్షం కురిపించిన సంగతి విధితమే.

# ప్రభుత్వాసుపత్రుల పట్ల విశ్వాసం పెరిగేలా చూడాలి

**సాధారణ ప్రసవాల శాతం పెంచాలి : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

**ఉప్పునుంతల, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ఆసుపత్రిని శనివారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజలకు విశ్వాసం పెంచే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా వైద్యులు స్థానికంగా ఉంటూ, ప్రభుత్వ వైద్యశాలకు ప్రజలకు నమ్మకం ఏర్పడి వచ్చే విధంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. రాత్రి వేళల్లో డాక్టర్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు ఏకరువు రాత్రి వేళల్లో ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని స్థానిక యువకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ సంబంధిత మంత్రితో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ పాటు అచ్చంపేట డివిజనల్ రెవెన్యూ అధికారిణి మాధవి, వైద్య అధికారిణి డాక్టర్ స్వప్న, నర్సింగ్ అధికారి ఉపతి, ఎంపిహెచ్‌ఓ మధు నాయక్, ఫార్మసిస్ట్ కుమార చారి, వైద్య సిబ్బంది ఉన్నారు.

**రైతులు మోతాదులోనే ఎరువులు వాడాలి**

ఉప్పునుంతలలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతు ఆగ్రో సేవా కేంద్రం2 ఆకస్మిక తనిఖీ చేశారు. విక్రయ కేంద్రంలో యూరియా స్టాక్ పరిశీలన, రిజిస్టర్ల తనిఖీ, యూరియా పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేశారా లేదా అని రికార్డులను పరిశీలించారు. అలాగే ఆగ్రో కేంద్రంలో ఉన్న గోదాముల్లో ఉన్న స్టాకును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని, పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుందని, రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ వైఫల్యం మూలంగానే యూరియా కొరత

**మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**ఆత్మకూర్ ఆగస్టు23, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాపితంగా రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎదుర్కొంటున్న యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చట్టం రామ్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా దొరకక తీవ్ర ఇక్కట్లకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ కేంద్రం పై నిప్పు నెడుతూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆకర్షం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరోజైనా రైతులు యూరియా కోసం చెప్పులు నిలబెట్టిన సందర్భాలు ఉన్నాయా అంటూ ఆయన ప్రశ్నించారు గతంలో ఖరీఫ్ సీజన్ కు రెండు మాసాలు ముందుగానే యూరియా నిలువలు చేసుకుని అవసరమైన మేరకు రైతులకు యూరియా సరఫరా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కే దక్కుతుందని ఆయన అన్నారు ఓవైపు రైతులు యూరియా కోసం అహర్నిశలు పిఎసిఎస్ కార్యాలయాల ముందు పడిగాపులు కాస్తుంటే రాష్ట్ర మంత్రులు మాత్రం తమకు తోచిన విధంగా యూరియా కొరత లేదంటూ ప్రకటనలు గుప్పించడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవసరమైన మేర యూరియా రాష్ట్రానికి పంపించినట్లుగా కేంద్ర మంత్రులు స్పష్టంగా ప్రకటిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యూరియా పంపిణీలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తుందని కృత్రిమ కొరత సృష్టించి యూరియా కుంభకోణం చేసేందుకు కాంగ్రెస్ నేతలు వెనుకాడబోరని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు మూడు రోజుల్లో గా రైతులకు అవసరమైన మేర యూరియా సరఫరా చేయాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఆత్మకూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ సింగ్, ఆత్మకూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర్, టిఆర్ఎస్ నాయకులు జానకి రాములు, శేఖర్, అనిల్, అమరచింత మండల పార్టీ అధ్యక్షులు రమేష్, పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి




రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట్,ఆగస్టు23 ప్రభాతవార్త :**మండల కేంద్రంలోని రైతు వేదికలో మూసాపేట్ మండల మరియు గాజులపేట, ఇప్పలపల్లి గ్రామాలకు చెందిన రేషన్ కార్డ్ లబ్దిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే.జి. మధుసూదన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని, పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకు ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని,ఇది నిరంతర పక్రియ అని తెలిపారు. పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 5లక్షల,60,000వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు.పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని,18నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని,అందులో 2100ఇండ్ల బేస్‌మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజు, ఎంపీడీవో కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, ఈత అధ్యక్షులు సుదిరెడ్డి లక్ష్మీ కాంతరెడ్డి, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మాజీ జడ్పిటిసి బాల నరసింహులు, చక్రపూర్ లక్ష్మీనారాయణ, సీసీ గోవర్ధన్, అచ్చయ పల్లి చంద్రశేఖర్, నిజాలాపూర్ రామచందర్, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 23 ప్రభాతవార్త :** శాంతియుత, ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి కోరారు.వినాయక చతుర్థి,గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీవేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయా ల సముదాయంలోని(కలెక్టరేట్) కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం శాం తి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి.జానకి అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్ ఉన్ నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సి న చర్యలు, అందు బాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వా హకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.శాంతియుత వాతావరణంలో,భక్తిశ్రద్ధలతో మతసామర స్యా నికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు,శోభాయాత్ర నిర్వహించే వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 27న వినాయక చతుర్థి, సెప్టెంబర్ 5న నిమజ్జన వేడుకలు, నెలవంకను అనుసరించి సెప్టెంబరు 5 లేదా 6 వ తేదీన నిర్వహించే మిలాద్ ఉన్ నబీ వేడుక వెంట వెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్డీఓ, డిఎస్పీలతో కూడిన అధికారుల కమిటీ పర్యవేక్షణ చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

### బిఆర్ఆర్ కళాశాలలో 25న మెగా జాబ్ మేళా

**జడ్చర్ల ఆగస్టు 23, ప్రభాతవార్త:** డాక్టర్ బీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 25న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.జి సుకన్య తెలిపారు. యస్.యస్.యస్.వి. సొల్యూషన్స్ కంపెనీ,కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్ మెంట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా అరబిందో ఫార్మా కంపెనీలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు డాక్టర్ బీ. ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆగస్టు 25 అనగా సోమవారం ఉదయం 10 గంటలకు సెమినార్ హాల్ కు సర్టిఫికెట్ తీసుకుని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాను తీసుకొని రాగలరు. బి.ఎస్సీ పాస్ లేదా ఫెయిల్,ఐటీఐ, డిప్లొమా కోర్సులు చదివిన అభ్యర్థులు హాజరు కావాలని పేర్కొన్నారు.

### పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**ఉప్పునుంతల, ఆగస్టు 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెల్దండ జయపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్ర రెడ్డి చనిపోవడంతో శనివారం ఉదయం మండలంలోని తిర్మలపూర్ గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారిని మాధవి, తహసీల్దార్ ప్రమీల పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు తో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ ,పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, రంగాపూర్ నిరంజన్ షావలి దర్గా చైర్మన్ రఫీ, ఉప తహసీల్దార్ పరుష్ నాయక్, స్థానికులు సదానంద చారి, శేఖర్ యాదవ్ , వెల్టూరి రేణయ్య,అంతటి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలతోనే మానవాళి మనుగడ

**వడ్డేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మొక్కల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని ప్రధానోపాధ్యాయులు గాజుల ఈశ్వరయ్య అన్నారు. శనివారం వడ్డేపల్లి మండలం వెంకట్ రామ్‌నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. గతంలో నాటిన మొక్కలు ప్రస్తుతం నాటిన మొక్కలను సంరక్షించాలని ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క చెట్టును దత్తత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెట్లు ఎక్కువగా ఉంటే సమృద్ధిగా వర్షాలు పడి పంటలు పండి దేశం సుభిక్షంగా ఉంటుందని, మానవాళికి ఆక్సిజన్ అందించి పర్యావరణ సమతుల్యతను కాపాడతాయన్నారు. ప్రతిఒక్కరు విధిగా మీఇండ్ల దగ్గర పొలాల వద్ద మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రూపరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

### వెండి మకర తోరణాల బహూకరణ

**బిజినపల్లి,ఆగస్టు 23 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అలవేలుమంగ, గోదాదేవిలకు వెండి మకర తోరణాలను దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహ్ రెడ్డి సుకన్య దంపతుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాదులు అనంత క్రాంతిరెడ్డి కీర్తిరెడ్డి దంపతులు శనివారం బహూకరించారు. దేవస్థాన అర్చక బృందం నిర్వహించిన గోపూజ, ప్రత్యేక పూజలలో పాల్గొన్న అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న దాతలను వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి అభినందించి సత్కరించారు.

### తృటిలో తప్పిన ప్రమాదం

**బిజినేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుంచి మంగనూరు వెళ్లే రహదారిలో భారీ గణనాధుని తీసుకువస్తుండగా శనివారం తృటిలో భారీ ప్రమాదం తప్పింది. నాగర్ కర్నూల్‌కు చెందిన వినోబా కాలనీకి చెందిన యువకులు ట్రాక్టర్ పై విగ్రహాన్ని తీసుకొస్తుండగా 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వెంటనే తేరుకున్న యువకులు ట్రాక్టర్‌పై నుండి దూకి క్షణాల్లో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రాణాలతో బయటపడ్డ యువకులు వెంటనే సమాచారాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందించి గణనాధుని తీసుకెళ్లారు. భారీ గణనాథులను తరలించే క్రమంలో యువత విద్యుత్ తీగలు చూసుకొని విగ్రహాలను తరలించాలని, విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కె. శ్రీనివాస్ సూచించారు.

### ప్రారంభమైన వంతెన పనులు

**లింగాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండలంలోని అప్పాయిపల్లి వెళ్ళే మార్గంలో చిన్న వాగు వంతెన నిర్మాణం పనులు అసంపూర్తిగా మధ్యలో నిలిచిపోయాయి. గతవారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు అటుగా ఉన్న గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు శుక్రవారం వెళ్ళి చిన్నవాగు వంతెన పరిస్థితిని పరిశీలించారు. రాకపోకలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శనివారం పనులు ప్రారంభించారు. ఈ చిన్నవాగు వంతెన నిర్మాణానికి రూ. 82 లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటయ్య, రవీందర్ నాయక్, శ్రీనివాస్ రావు, మల్లయ్య, రాజల్ యాదవ్, కురువ శ్రీశైలం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

**ఊట్కూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల భద్రతా ఏర్పాట్లపై మండల పోలీస్ స్టేషన్ లో శాంతి సమావేశం జరిగింది. తహసిల్దార్ చింత రవి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు,ఎస్ఐ వి.రమేష్ పండుగలు శాంతియుత వాతావరణంలో జరగడానికి ప్రజలు పరస్పర సహకారం అందించాలని పిలుపునిచ్చారు.పండుగల సందర్భంగా శుభ్రత, తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అరవింద్, బిజెవైఎం అధ్యక్షులు ఎం.భరత్ కుమార్, అడ్వకేట్ భరత్, జి.లక్ష్మారెడ్డి, బాలాంజనేయులు, నాసిర్‌ఖాన్ తదితరులు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

### నేడు పేటలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ మహేష్ గౌడ్ శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక్ బజార్, సరాఫ్ బజార్, దర్గా రోడ్డు మార్గంలో నూతన లైన్ ఏర్పాటుతో పాటు, దర్గా ప్రాంతంలో ఒకే చోటు ఉన్న మూడు విద్యుత్తు నియంత్రికలను వివిధ ప్రాంతాలకు మార్చు తున్నందున ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు. విద్యుత్ హెచ్చు తగ్గులను నివారించేందుకు నియంత్రికలను మార్చుతున్నామని తెలిపారు.ఈవిద్యుత్ అంతరాయానికి వ్యాపార వర్గాల వారు స్థానిక ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

● సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు : ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి, ఆగస్టు23 ప్రభాతవార్త:** సీపీఐ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బిజినపల్లి వెలుగొండ గ్రామంల్లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని చెప్పారు. వారి కుటుంబానికి, మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి భగవంతుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో ఈర్ల చంద్రమౌళి, మండల కార్యదర్శి పి కృష్ణాజీ, మండల సహాయ కార్యదర్శి భూపేష్, మధుగౌడ్, సీనియర్ నాయకులు వేముల శ్రీను, మండల మాజీ సెక్రెటరీ మంగాపేట శ్రీను, గంగాధర, పి.రవి, చిన్నపాగ శ్రీను,నారాయణ, పురుషోత్తం, ఇప్ప ప్రతాప్, మొగ్గ నాగన్న, మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, బాబు, ప్రతాప్‌రెడ్డి, శేఖర్, ప్రతాప్, నాగేలు, కమ్మరిరాము, తిరుపతమ్మ, వర్ధమాన్ సాయిలు, ఉమమ్మ పాల్గొన్నారు.



**ఆత్మకూర్ ఆగస్టు23, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కమ్యూనిస్టు దిగ్గజం మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం రోజు ఘన నివాళులర్పించారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్లైన్ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ప్రజలకు విశేష సేవలందించిన సురవరం సుధాకర్ రెడ్డి మృతి కమ్యూనిస్టు పార్టీకే కాకుండా దేశంలోని బడుగు బలహీన వర్గాల వారికి తీరని లోటుగావారు పేర్కొన్నారు. భవిష్యత్తులో సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయాలు కొనసాగిం చేందుకు బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజలు ఐక్యమత్యంతో వామపక్ష పార్టీలను బలపరచాల్సిన అవసరంఎంతైనా ఉందని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు విజయరాములు, లక్ష్మీనారాయణ శెట్టి,, ప్రసాద్, రాజు, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ రాజు, రాబర్ట్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో నాప రాములమ్మ మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులురవి, కాంగ్రెస్ పార్టీ జిల్లెల్ల ఎస్సీ సెల్ మహేందర్,మాజీ వార్డ్ మెంబర్ పాండురంగారెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నాపమల్లయ్య, మాజీవార్డ్ మెంబర్ ఆంజనేయులు, శ్రీశైలం, శ్రీహరి, రమేష్, జంగయ్య, తోటపల్లి నరసింహ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**వెల్దండ, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఎందరో ఉపాధ్యాయ ఉద్యోగుల జీవితాలను ఆర్థికంగా, సామాజికంగా భద్రత లేకుండా చీకటిలోకి నెట్టివేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన సమయంలో తహశీల్దార్ కార్యాలయంలో గిర్దావర్ శంకర్‌కు నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 28 తీసుకొచ్చి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే అవకాశం ఉన్నప్పటికీ దాన్ని అలాగే కొనసాగించడం వల్ల ఎందరికో శాపంగా మారింది. కావున ఇట్టి దుర్మార్గమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వినతి పత్రాలందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలేకర్, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శివప్రసాద్, మల్లేష్, మల్లయ్య, జాంగీర్ బీ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న కే.సుధారాణి

**ఇటిక్యాల ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాక్తపురం గ్రామానికి చెందిన కే. సుధారాణి హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ. మరియు ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ న్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన కే.సుధారాణి తల్లిదండ్రులు ఏసేపు భాగ్యమ్మల మూడో కుమార్తె విద్యాభ్యాసం సొంత గ్రామమైన గద్వాల మండలం మేలచెరువు గ్రామం లో ప్రాథమిక విద్య. గద్వాల పట్టణ కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసి రాయలసీమ యూనివర్సిటీ లో డిగ్రీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ లయోలా కాలేజీలో పీజీ పూర్తి చేశారు. అనంతరం జెనెటిక్స్ మరియు బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ తి. రోజారాణి పర్యవేక్షణలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఎపిలెప్సీ యాక్టివిటీ ఆఫ్ ఆకలిఫా ఇండికా అనే పరిశోధన అంశం పై పరిశోధనలు చేశారు .ఈ సందర్భంగా కే.సుధా రాణి మాట్లాడుతూ... ఎపిలెప్సీ వ్యాధిని తగ్గించడానికి భారత దేశంలో ఉండే ఔషధ మొక్కలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు.భవిష్యత్ లో ఇంకా ఎపిలెప్సీ వ్యాధి పై పరిశోధనలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం లో స్థిరపడాలని తన లక్ష్యమని డాక్టర్ కే.సుధారాణి అన్నారు. ఈ డాక్టరేట్ సాధించడానికి తన తల్లి దండ్రులు కృషి మరువలేనిదని డాక్టర్ కే.సుధారాణి వివరించారు. డాక్టరేట్ పట్టా పొందడంతో తల్లి దండ్రులు.మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు కే. సుధారాణిను అభినందించారు..

## గణేష్ మండప నిర్వహకులు సూచనలు పాటించాలి

**వెల్దండ, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రతిష్టించే వినాయక విగ్రహాల యొక్క పూర్తి వివరాలు మండప నిర్వహకులు విధిగా విగ్రహ ప్రతిష్టకు ఒక రోజు ముందుగానే తెలంగాణ పోలీస్ యొక్క వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం మండప నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎస్ఐ మాట్లాడుతూ మండపాలను ఏర్పాటు చేసే సమయంలో మండప నిర్వహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను రోడ్డు పక్కకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాలను ఎలక్ట్రిసిటీ వైర్లకు దూరంగా వేసుకోవాలని,కరెంటు, ఇతర అవసరాల కొరకు సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందాలని, మండపాల వద్ద తాత్కాలికంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, డీజేలు నిషేధమని అన్నారు. నిర్వాహకులు తప్పకుండా పోలీస్ శాఖ సూచించిన సూచనలు పాటించి సహకరించాలని కోరారు.

## సారా అమ్మిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

ఎక్సైజ్ ఎస్సై పృథ్వీరాజ్

**పెబ్బేరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో అక్రమంగా సారాయి విక్రయిస్తున్న బోయ రాజును శుక్రవారం రాత్రి కొత్తకోట ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించి నిందితుడు నుంచి మూడు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని కొత్తకోట ఎక్సైజ్ ఎస్ఐ సిహెచ్ పృథ్వీరాజ్ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ జనార్ధన్, బీరయ్య, విష్ణువర్ధన్ పాల్గొన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ పృథ్వీరాజ్ వార్త ప్రతినిధితో చరవాణి మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా కానీ, బెల్లం అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులను నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాటు సారా సరఫరా పై ఎవరికైనా సమాచారం వస్తే మాకు స్వయంగా తెలియజేయగలరని తెలియజేశారు.

# ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



**బిజినేపల్లి, ఆగస్టు23 ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలనతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు.వెలుగొండ గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం నూతన ఆరోగ్యకేంద్రం, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, అందిస్తూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నామ న్నారు.పేదల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లను అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల ప్రజలను విస్మరించిందని అన్నారు.ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశాక పేదల ఆకాంక్షలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజల దగ్గరికి వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చామని ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పాటుగా నిలబడదామని పిలుపునిచ్చారు. బిజినేపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించిన పిఆర్ గెస్ట్ హౌస్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, స్థలదాత లగిశెట్టి వెంకటస్వామి, రాములు, అమృత్‌రెడ్డి, వెంకట్ స్వామి,పులిదండనాగేష్, లక్ష్మారెడ్డి, తిరుపతిగౌడ్, మోహన్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, మల్లేష్, భరద్వాజ్‌గౌడు, గోవర్ధన్, మల్లయ్య, పరశురాములు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం : ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు23 ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట వరమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిమ్మాజిపేట, తాడూర్ మండలాలకు సంబంధించి బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పార్టీలకతీతంగా, పేదవారై ఉంటేచాలు వారి ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏఒక్క పేదవాడు కూడా ప్రజాపాలన ప్రభుత్వంలో బాధపడవద్దని ధైర్యాన్ని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈపథకాలను అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి.ఎలాంటి సమస్య వచ్చిన, ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా ప్రజలకు ఆర్థికసహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్‌కుమార్,మాజీఎమ్మెల్సీ కొత్త శ్రీనివాసులు, నిజా ముద్దీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం పోలీసు అనుమతి తప్పనిసరి

◆ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లాలో రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్న ముఖ్య సూచనలు విగ్రహాల ఏర్పాటు కోసం ఆన్లైన్ ద్వారా వివరాలు అందజేయాలి. మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యం ఇవ్వాలి రహదారులపై, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయరాదు. పార్కింగ్, మండప కమిటీ సభ్యుల వివరాలు, వాలంటీర్లు తప్పనిసరిగా ఉండాలి విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తీసు కోవాలి. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలకు జాగ్రత్తలు తీసుకోవాలి మైకులు,స్పీకర్లు రాత్రి10గంటల వరకు మాత్రమే వినియోగిం చాలి. డీజేలు, అధిక శబ్దంతో లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు,అగ్నినిరోధక పరికరాలు, ఎమర్జెన్సీ లైటింగ్ ఉండాలి టపాకాయలు మందుగుండు సామగ్రి, మత్తు పదార్థాలు,జూదం నిషేధం అత్యవసర సమయంలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలి జిల్లాలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- కొల్లాపూర్ డివిజన్ ఏడీఏ సి.చిన్నహుస్సేన్



నోటీసులు అందిస్తున్న ఏడీఏ సి. చిన్నహుస్సేన్

**పెద్దకొత్తపల్లి, ఆగస్టు23 ప్రభాతవార్త:** ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు వ్యవసాయ అధికారులు సూచించే సూచనలు, నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ సి.చిన్న హుస్సేన్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పెద కొత్తపల్లి మండల కేంద్రంలో శ్రీఅరుణోదయ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపును ఏడీఏ సి. చిన్నహుస్సేన్ పరిశీలించిగా రికార్డులలో ఎరువుల జాబితా నమోదు చేయకపోవడం, లారీలో వచ్చిన సరుకును గోదామ్‌లో దించకుండా నేరుగా రైతులకు విక్రయించారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన శ్రీ అరుణోదయ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపు నిర్వహణను 15 రోజుల వరకు రద్దు చేస్తున్నామని, 15 రోజుల వరకు ఎలాంటి విక్రయాలు చేపట్టావద్దని సూచిస్తూ నోటీస్ అందించారు.ఈ సందర్భంగా కొల్లాపూర్ డివిజన్ ఏడిఏసి.చిన్న హుస్సేన్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకొని రావాలని, నియోజకవర్గంలోని డీలర్లు ఎవరైన నియమ, నిబంధనలు అతిక్రమిస్తే షాపు యొక్క లైసెన్స్‌లను పూర్తిగా రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏవో కె.శిరీష మాట్లాడుతూ యజమానికి 250 బస్తాలు వచ్చాయని, అందులో నుండి 40 బస్తాలు అమ్మగా మిగిలిన 230 బస్తాలను స్వాధీన పరచుకొని బస్తా ధర రూ.266.50 లకు రైతులకు అందించడం జరిగిందని అన్నారు.జిల్లావ్యవసాయ అధికారిఎన్.యశ్వంత్ రావు, ఏఈఓలు బాలస్వామి, ముజీబ్, జానకిరామ్, రవి, అనిల్, మల్లేష్, వినోద్ మరియు రవీందర్, రైతు జగపతిరావు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రజలపై శ్రీకురుమన్న ఆశీస్సులు ఉండాలి

◆అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**చిన్న చింతకుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామిఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ తెలిపారు. శనివారం ఆఖరి శ్రావణమాస అమావాస్య కావడంతో ఎమ్మెల్యే శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయమర్యాదలో భాగంగా అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు.కొండదిగువన అన్నదాన సత్రంలో భక్తులకు ఎమ్మెల్యే అన్నదానం ఏర్పాటు చేశారు. స్వయంగా ఎమ్మెల్యే భక్తులకు భోజనాన్ని వడ్డించారు. నర్వ మండలం ఉందేకోడు గ్రామానికి చెందిన భక్తుడు శ్రీనివాసులు అన్నదానం చేశారు.



## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

**ఉప్పునుంతల, ఆగస్టు23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలల పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆ పాఠశాల హెచ్ఎం ఎం. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పాఠశాలలో ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్లతో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపడం ద్వారా ఎన్నో రంగాల్లో సమాచారాన్ని ఇస్తూ దేశానికి, ప్రజలకు సేవలు అందించిన వివరాలను విద్యార్థులకు వివరించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం ఆగస్టు 23న 2023న చంద్రయాన్3 ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువంలో విజయవంతంగా ల్యాండింగ్ కావడానికి గుర్తుగా 2024 సంవత్సరంనుంచి జరుపుకుంటున్నామని వివరించారు. భారతదేశం అంతరిక్ష రంగంలో ఎన్నో విజయాలు సాధించి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో గొప్పగా రాణిస్తుందని,మనం అనుభవిస్తున్న అన్ని ఆధునిక సౌకర్యాల వెనకాల శాస్త్ర జ్ఞుల కృషి ఎంతో ఉందని విద్యార్థులకు వివరించారు. ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్‌లతో ఉప గ్రహాలను అంతరిక్షంలోకి పంప డం ద్వారా ఎన్నో రంగాల్లో అవి సమాచారాన్ని ఇస్తూ దేశానికి ప్రజలకు సేవలు అందిస్తున్నవని వివరించారు.భూమికి గురు త్వాకర్షణ శక్తి ఉందని, అది 65 వేల కిలోమీటర్ల వరకు ఉంటుందని అందుకే ఏవస్తువును పైకి విసిరిన అది కిందకి వస్తుందని దీని దాటాలంటే అంతరిక్షంలో కాంతి రాకెట్ల ను 11.2 కిలో మీటర్ల వేగంతో పంపించాలన్నారు.ఈ రాకెట్లు న్యూటన్ 3వ నియమం చర్యకు ప్రతి చర్య ఆధారంగా పైకి వెళ్తాయని బాటిల్‌రాకెట్ ప్రయోగం ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బాటిల్ రాకెట్టుపైకి వెళ్లడం చూసి వారు ఎంతో సంబరపడ్డారు. ప్రతి విషయాన్ని విద్యార్థులు పూర్తి స్థాయిలో ఆలోచించి నిర్ధారణ చేసుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదిగి దేశానికి సేవలందించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాసులుతో పాటు గాజుల వెంకటేష్, సంగీత, చందన విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలని వినతి



**ఉప్పునుంతల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల సిపిఎస్ అమలుకు సంబంధించిన జీవో నెంబర్ 28ను తీసుకొచ్చిన రోజు నుంచి పురస్కరించుకొని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) వారి ఆధ్వర్యంలో శనివారం ఉప తహసీల్దార్ పరుష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ సూచన మేరకు ఈ కార్యక్రమంనిర్వహించినట్లు జిల్లాకార్యదర్శి జగదీశ్వర్ పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తపస్ మండల శాఖ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి,సభ్యులు మహేష్, బుచ్చయ్య,రాజు, హనుమంతు, శంకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

◆ మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో వృద్ధుడి హత్య

◆ వివరాలు వెల్లడించిన డిఎస్పీ వెంకటేశ్వరరావు




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ వెంకటేశ్వరరావు

**వనపర్తి, ఆగస్టు23 ప్రభాతవార్త:** ఈనెల 20న పానగల్లు గ్రామానికి చెందిన ఎనుముల కృష్ణయ్య (65) హత్యకు గురైన విషయము విధితమే. కాగా అదే గ్రామానికి చెందిన వసంతపురం రాములు (38) తన వ్యక్తిగత కక్ష కారణంగానే వృద్ధుని హత్య చేసినట్టు పోలీసుల విచారణలో తేల్చారు. శనివారం వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుడి వివరాలు డిఎస్పి వెంకటేశ్వరరావు వెల్లడించారు. రాములు భార్య తనను విడిచి వెళ్లడానికి మృతుడు కృష్ణయ్య మంత్రాలు చేసి తన భార్యను తనకు కాకుండా చేశాడనే అనుమానంతో హత్య చేయడానికి నిర్ణయించుకున్నాడు.ఈ నెల 20న రాత్రి కృష్ణయ్య ఇంటిలో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో రాములు అతని తలపై పప్పు గుత్తితో బలంగా కొట్టి గొంతు నులిమి ఊపిరాడనివ్వకుండా చేసి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. హత్య చేసిన అనంతరం కృష్ణయ్య జేబులో ఉన్న రూ.40 వేల నగదును దోచుకొని, మృతుని హత్య చేయడానికి వాడిన పప్పు గుత్తి కాడను మురికి కాలువలో పారవేశాడని నిందితుడు తన నేరాన్ని ఒప్పుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. దోచుకున్న రూ. 40వేల నగదులో కొంత డబ్బును తన జల్సాలకు వాడుకుని మిగిలిన రూ.33 వేలు నిందితుని ఇంట్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితునిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల పాతపెన్షన్ పునరుద్ధరించాలి

సిపిఎస్ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి



**లింగాల, ఆగస్టు23 ప్రభాతవార్త:** సిపిఎస్ ఉద్యోగుల పాతపెన్షన్ పునరుద్ధరించాలని సిపిఎస్ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయ ముందు ఆవరణలో బ్లాక్‌డే కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆగస్టు 23న బ్లాక్ డేకు టిఎస్ సిపిఎస్ ఈయూ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు జిఓ నెంబర్ 28 కి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిపిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతుందని,సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పాత పెన్షన్ విధానం అమలు చేస్తారా లేదా నూతన పెన్షన్‌విధానం కొనసాగిస్తారా అంటూ అప్పటి తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసిందని,కానీ అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలో కొనసాగుతామని ఎఫ్ ఆర్డీఏతో ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు.తెలంగాణలోని ఉద్యోగులు ఉపాధ్యాయ సంఘాన్ని సంప్రదించకుండాసిపిఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలో కొనసాగుతారంటూ 2014 ఆగస్టు 23నజీవో ఎంఎస్ నెంబర్28 ఇచ్చి సిపిఎస్ ఉద్యోగులకు అన్యాయం చేసిందన్నారు. ఈ సిపిఎస్‌కి విరుద్ధంగా ఉండే జిఓ ఎంఎస్ నెంబర్ 28ని రద్దు చేసి పాతపెన్షన్‌ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజీ, గిర్ధవరి అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌తో పాటు సంఘా నాయకులు రాజా, ధర్మసింగ్, శివకుమార్, సురేష్, కవితా రాణి, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శశికళ, సుజాత, యాదమ్మ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు

**ఇటిక్యాల ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రామాణికంగా చేపట్టబోయే 7వ చిన్నతరహా నీటి వనరుల గణన మరియు 2వ చిన్న నీటి తరహా వనరుల గణన, మరియు పంటకోత ప్రయోగాలను చేపడుతుండగా తప్పులు లేకుండా, సమగ్రంగా సేకరించి నిర్దేశిత యాప్ లలో నమోదు చేయాలని చీఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ యోగానంద్ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం కొత్తగా రూపొందించిన యాప్ లో భూగర్భ నీటి వనరులు, ఉపరితల నీటి వనరులు, వాటర్ బాడీస్, గ్రామ షెడ్యూల్ వంటి వివరాల సేకరణ మరియు డిజిటల్ జనరల్ క్రాఫ్ ఎస్టిమేట్ సర్వేలో లో భాగంగా శనివారం మండల పరిధిలోని గోపల్ దిన్నె గ్రామంలో మండల ప్రణాళిక గణాంక అధికారులకి ఫీల్డ్ ట్రైనింగ్ ఇచ్చి, యాప్‌ల ద్వారా డేటా సేకరణ విధానంమరియు పంటకోత ప్రయోగాల ప్రదర్శన నిర్వహించారు. చిన్న తరహా నీటి వనరుల గణనను మరియు పంట కోత ప్రయోగాలను ఎటువంటి పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలును సేకరించి నిర్దేశించిన యాప్ లలో నమోదు చేయవలసిందిగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప గణాంక అధికారులు హరికృష్ణ, హైమవతి, జాకీర్ హుస్సేన్, మండల ప్రణాళిక గణాంక అధికారులు శ్రీనివాసులు, మృదుల వర్షిణి, మమత, హరికృష్ణ, హుస్సేన్, గ్రామాల ఏఈఓలు కవిత, సురేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు..

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలి : ఎస్ఐ

**గండీడ్ ఆగస్టు23, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని మహమ్మ దాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. ఈనెల 27న ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం గండీడ్ మండల కేంద్రంలో తాసిల్దార్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్, విద్యుత్తు, పోలీసు అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేసుకునే భక్తులు, నిమజ్జన సమయంలో ఊరేగింపుల కోసం పోలీసు శాఖ నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు.అనుమతులను ఆన్లైన్ ద్వారా తీసుకోవాలని, వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ ద్వారానే అనుమతులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో రెవెన్యూ పంచాయతీ,ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ విజయవంతం చేయాలని రైతు సంఘం పిలుపు

**ఊట్కూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌లో 25, 26 తేదీల్లో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిస్తూ ఎర్గట్పల్లి, మొగ్దుంపూర్ గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప, గ్రామ నాయకులు భీమేష్, రాము, నర్సింహా, రాఘవేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల కలలు నెరవేరుతాయి

■ వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి

**శ్రీరంగాపూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసనపల్లి గ్రామంలో గోవిందమ్మ భర్త కురుమయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కలలు నెరవేరాలంటే పేదరికం రాష్ట్రంలో కనబడకూడదంటే అంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పల్లెలో ఒక్క పూరి గుడిసె కూడా లేకుండా ప్రతి ఒక్క పేద రైతుకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. లబ్ధిదారు అయినటువంటి కురుమయ్య దంపతులకు తెలుగు సాంప్రదాయంగా పట్టు వస్త్రాలను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారుడైనటువంటి కురుమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణం తీర్చుకోలేనిదని నా సొంతింటి కల ఎమ్మెల్యే మెగారెడ్డి హయంలోరావడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలియజేశారు. జానంపేట గ్రామానికి చెందిన ఎండి ఉమర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ దంపతులకు పట్టువస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి




# ఏపీకి తరలుతున్న యూరియా?

**అలంపూర్ ఆగస్టు 23, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి నిరక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆలంపూర్ ఆయా గ్రామాల రైతులకు రైతులకు కావాల్సిన బస్తాలను సరఫరా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామాల రైతులకు యూరియా అందక పోవడం అలంపూర్ మండల రైతులకు యూరియా అందకుండా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తరలిపోతుందని తెలంగాణ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆయా బార్డర్లలో పోలీస్ చెక్ పోస్ట్ లలో ఆదేశాలు ఇచ్చిన తెలంగాణ ప్రాంతమైన ఆలంపూర్ పీఏసీఎస్ నుండి ఏదేచ్ఛగా తరలిపోతున్నాడంతో అధికారుల నిరక్ష్యం అంటూ ఇక్కడి ప్రాంతం నుండిఏపీకి ఎలా తరలివెతుందో అర్థం కావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పోలీస్ చెక్పోస్ట్ మరోవైపు వ్యవసాయ అధికారులు నిఘా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారుల సమన్వయ లోపమా లేక నిరక్ష్యమ్లా అంటూ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. శనివారం రోజు అలంపూర్ పిఏసిఎస్ కు వచ్చిన ఒక లారీ లోడ్ యూరియానురైతులకు ఎలాంటి సరైన న్యాయం చేయలేకపోయినా అధికారులపై రైతులు మండిపడ్డారు. శనివారం ఉదయం ఒక పాస్ అధికారులు ఒక బస్తా యూనియన్ మాత్రమే ఇవ్వడం జరిగిందని, కొంత ఆందోళన చేయడంతో అధికారులు తలవంచి ఒక్కొక్క పాస్ పుస్తకానికి ఇచ్చారని రైతులు తెలిపారు. బిఎం సంతోష్, ఒక్కొక్క పాసుపుస్తకం రైతుకు రెండు బస్తాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన అలంపూర్ వ్యవసాయ అధికారులు మరియు పిఏస్సిఎస్ అధికారులు ఒక్కొక్క పాస్ పుస్తకానికి ఒక బస్తాన్ను ఎలా ఇచ్చారని రైతులు అధికా రులను ప్రశ్నించడంతో రైతులకు సమాధానం చెప్పలేని అధికారులు మరో బస్తాలు పెంచి ఒక్కొక్క పాసు పుస్తకానికి ఒక రైతుకు రెండు బస్తాలు ఇవ్వడం మొదలుపెట్టారని ఆరోపణలు వెలువత్తాయి. పోలీస్ చెక్పోస్ట్ బార్డర్లో పెట్టాలి...ఏడి సక్రియ నాయక్...జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ పీఏసీఎస్ పరిధిలో పోలీస్ చెక్పోస్టులను తెలంగాణ బార్డర్‌లో ఏర్పాటు చేయాలని అల్లంపూర్ ఎస్ఐకి చెప్పడం జరిగిందని వ్యవసాయ ఏడి అధికారి సెక్రటరీ నాయక్ తెలిపారు. బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ నందు అనేక ఇబ్బందులుఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అవతలి మూడు గ్రామాలైన ర్యాలంపాడు సుల్తానాపురం, జిల్లెల్పాడు గ్రామాలరైతులు అలంపూర్ నుండి తీసుకపోతున్న యూరి యా ద్వారా ఏపీకి తరలిపోవడం జరుగుతుందని, వాటిని అరికట్టాలంటేపోలీస్ చెక్పోస్ట్ తెలంగాణ సరిహద్దుల్లో ఏర్పాటు చేసి ఏపీకి తరలకుండా ఎవరైనా అరికట్ట వచ్చాను అన్నారు.



యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉన్న రైతులు

# పిచ్చి మొక్కల తొలగింపు

**దేవరకద్ర, ఆగస్టు 23 ప్రభాతవార్త:** వెంకటగిరి గ్రామంలో అధిక వర్షాలు పడడం వలన పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగగా ఈ విషయమై గ్రామ ప్రజలు గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో గ్రామ ప్రజల కోసం పురుగులు, పాములు రాకుండా శనివారం గ్రామం లోపల ప్రతి వీధిలో తనవంతుగా గడ్డి మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ పెబ్బేటి భీమ్‌రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పరమటి శివారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పెబ్బేటి నాగిరెడ్డి, పెబ్బేటి బుచ్చిరెడ్డి, ఎస్సీ మందుల వెంకటన్న, ఎస్సీ అర్జున్ శీను, కృష్ణారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు గాను పెబ్బేటి గోవర్ధన్‌రెడ్డికి ప్రజలందరూ ధన్యవాదాలు తెలిపారు.













# ఆర్టీఐ చట్టం సామాన్యునికి వజ్రాయుధం లాంటిది

◆ పారదర్శక పాలన అందించేలా చేయడమే స.హ చట్టం ముఖ్య ఉద్దేశం : సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాలని, ఆర్టీఐ చట్టం సామాన్యునికి వజ్రాయుధం లాంటిదని స.హ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై పిఐఓలు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్లతో కలసి పీవీ శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కుచట్టం అని అన్నారు. పిఐఓలు, ఏపీఐవోలు సమాచారహక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పిఐఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్‌కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అన్ని జిల్లా శాఖల అధికారులు, పి ఐ ఓలు ఏపీఐవోలు తదితరులు పాల్గొన్నారు.




స.హ చట్టం అవగాహన సదస్సులో స.హ కమిషనర్లు

# మాజీ మంత్రి అవినీతి పుట్టను బయటపెడతాం

■ యూరియా సరఫరాపై ఆయన డ్రామాను ప్రజలు నమ్మరు

■ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు23 ప్రభాతవార్త:** యూరియాపై మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన డ్రామాను ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు యూరియాను సకాలంలో అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్‌కు తెలియదా అని ప్రశ్నించారు. దేశంలో యూరియాకు సంబంధించిన ఉత్పత్తి ఫ్యాక్టరీలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయన్నారు. రిక్షా కార్మికుడు కళ్లు తిరిగి ఫిట్స్ వచ్చి కిందపడిపోతే దానిని మాజీ మంత్రి రాజకీయం చేయడం తగదన్నారు. రిక్షా కార్మికుడిని రైతుగా చిత్రీకరించడం సరికాదన్నారు. మాజీ మంత్రి అవినీతి పుట్టను, ఆయన చేసిన మోసాలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. బీజేపీలో రంగ ప్రవేశం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేయడంతో అక్కడి వారు అతడు పార్టీలోకి వస్తే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతామని చెప్పడంతో ఆపడం జరిగిందన్నారు. బీఆర్ఎస్‌లో మాజీ మంత్రిని నమ్ముకొని ఎవరు ఉండకూడదని, వాస్తవాలను తెలుసుకొని బయటకు రావాలని కోరారు. అందరం కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రతి విషయంలో పారదర్శకంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యూరియా సరఫరాపై మాజీ మంత్రి చేసిన డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాసిన రోజులు మరిచిపోయావా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏకకాలంలో రుణమాఫీ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మట్టు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెస్సార్

# విద్యా నాణ్యతను పెంచాలి

◆ వినూత్న బోధన పద్ధతులను ప్రోత్సహించాలి

◆ విద్యాపై విద్యార్థులకు ఆసక్తి కలిగించాలి

◆ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వంగూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండల స్థాయి బోధనభ్యాసన సామాగ్రి మేళా అనేది పాఠశాలల్లో విద్యార్థులకు సులభంగా, వినూత్నంగా పాఠాలను నేర్పడానికి, విద్యార్థులకు విద్యపై ఆసక్తి కలిగించడానికి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన సామగ్రిని ప్రదర్శించే ఒక ప్రదర్శన అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారు చేసిన వివిధ రకాల బోధనా పరికరాలను ప్రదర్శించి, ఇవి విద్యార్థుల అభ్యాసన ప్రక్రియను మెరుగుపరుస్తాయిని తెలిపారు. శనివారం వంగూరు మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మేళ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంకృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. వంగూరు మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నభోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని సర్కారు బడులను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులువిధుల పట్లనిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధనను అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, ఎంఈఓ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో విద్యార్థుల ఆందోళన

**బాలానగర్, ఆగస్టు23 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని చెన్నంగుల గడ్డ తాండ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మరుగుదొడ్లు, తాగునీటి సమస్య ఉందని సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం పాఠశాల విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. విద్యార్థులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎస్ఓ దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. నిత్య వసరాలకు బకెట్లలో నీళ్ల తీసుకుని రెండో అంతస్తుకు తీసుకెళ్తుంటే చేతులు నొప్పి పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న డీఈవో ప్రవీణ్ కుమార్ పాఠశాలకు చేరుకుని పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పది రోజుల్లో పూర్తిస్థాయి సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింప చేశారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపిరెడ్డి శనివారం జిల్లా కోర్టులో సెప్టెంబర్ 13న జరుగబోయే జాతీయలోక్ అదాలత్ గురించి మహబూబ్‌నగర్ జిల్లా కోర్టులోని న్యాయమూర్తులతో కో ఆర్డినేషన్ సమా వేశం నిర్వహించారు. పోలీస్ అధికారులతో, ఏపీపీఓల ఇన్సూరెన్స్ ప్యానల్ అడ్వకేట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులతో క్రిమినల్ కాంపౌండబుల్ కేసుల గురించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పెట్టి కేసులను, ఎంవిఓపి మోటర్ వెహి కల్ యాక్సిడెంట్ కేసులను గురించి తెలియచేస్తూ మీడియేషన్ ద్వారా అధిక మొత్తంలో ఈ కేసులను పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని, కక్షిదారులకు అందరికీ నోటీసులు పంపించి వారి కేసులలో తప్పకుండా హాజరు అయ్యే విధంగా కృషి చేయాలని తెలియచేసినారు. కక్షిదారులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోమని తెలియచేసినారు. ఈ సమావేశంలో జిల్లా కోర్టు న్యాయ మూర్తులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ బి.పాపిరెడ్డి, రెండవ అదనపు జిల్లా జడ్జి వి.శారదదేవి, జిల్లా కార్యదర్శి డి.ఇందిరా, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రత్నం, పోలీస్ అధికార సిబ్బంది, ఇన్సూరెన్స్ ప్యానల్ అడ్వకేట్స్ పాల్గొన్నారు.






# రైతులకు యూరియా ఇబ్బందులు రానీయొద్దు

నానో యూరియా వినియోగంపై అవగాహన కలిగించాలి : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు23 ప్రభాతవార్త:** జిల్లాకు వచ్చిన యూరి యాను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీని వ్యవసాయ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ విజయేం దిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ సమావేశ మందిరం నుండి యూరియా పంపిణీపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మండలంల వారీగా రైతులకు ఎంత యూరియా పంపిణీ చేశారు. స్టాక్ ఎంత లభ్యత ఉంది. ఆగస్టు నెల చివరి వరకు ఎంత అవసరం ఉంది తదితర విషయాలు సమీక్షించారు. జిల్లాకు వచ్చిన యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్‌లకు కేటాయిం చడం జరుగుతుందని, యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై ఎక్కువగా ఉందని తెలిపారు. ప్రతి రైతుకు 2 బస్తాలు యూరియా సరఫరా చేయాలని సూచించారు. యూరియా ఎప్పటికప్పుడు వచ్చిన స్టాక్‌ను పిఏసిఎస్‌లకు కేటాయించడం జరుగుతుందని, రైతులు ఆందోళన పడిఎక్కువ మొత్తం కొనిదాచుకోవద్దని, అవసరం మేరకు మాత్రమే పంటకు వినియోగించాలని అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీ చేయాలని ఆదేశించారు. రైతులకు నానో యూరియా ప్రయోజనాలు, వినియోగంపై వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమున్న యూరియా, తదితర వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జడ్పీ సిఈఓ వెంకట రెడ్డి, జిల్లా సహకార అధికారి శంకరాచారి, ఆర్డీఓ నవీన్, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ పాల్గొన్నారు.






# శ్రీశ్రీరంగనాయక స్వామిని దర్శించుకున్న ఆర్టీఐ తెలంగాణ స్టేట్ కమిషనర్లు

**శ్రీరంగాపూర్, ఆగస్టు23 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గల శ్రీశ్రీ రంగనాయక స్వామి దేవస్థానానికి తెలంగాణ స్టేట్ ఆర్టిఐ కమిషనర్లు వైష్ణవి, పివి శ్రీనివాసరావు, అయోధ్య రెడ్డిలు రాగా పురోహితులు వేదమంత్రాలతో భజంత్రీలతో స్వాగతం పలకడం జరిగింది. శ్రీశ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం చరిత్రను పురోహితులు వివరించడం జరిగింది. దేవస్థానము, పరిసర ప్రాంతాలను చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. దేవస్థానం అభివృద్ధి కొరకుతమ వంతు కృషి చేస్తామని అన్నారు.

వీరితోపాటు శ్రీరంగాపురం తహసిల్దార్ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ, వారి సిబ్బంది, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, వారి సిబ్బంది, పెబ్బేరు ఎస్సై యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




